## వాకర్స్, క్రీడాకారుల ఆధ్వర్యంలో

# ఎండీ రజాక్‌కు ఘన సన్మానం

కొత్తగూడెం, ఫిబ్రవరి04(కెరటం ప్రతినిధి)

రుద్రంపూర్, గౌతంపూర్ నందు సింగరేణి కంపనీ సహాయ సహకారాలతో ఎంతో ప్రతిష్టత్మకంగా సువిశాలమైన ప్రదేశంలో రూపుదిద్దుకున్న ప్రొఫెసర్ జయ శంకర్ సార్ స్టేడియం నందు వాకర్స్, క్రీడాకారుల ఆధ్వర్యంలో స్టేడియం ఏర్పాటుకు కృషి చేసిన ఎండీ రజాక్‌కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా రజాక్ మాట్లాడుతూ స్టేడియం ఏర్పాటులో సింగరేణి సీ అండ్ ఎండి బలరాం నాయక్ ఐఆర్ఎస్, అందరు డైరెక్టర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్లు రమణ మూర్తి, నర్సింహారావు, జక్కం రమేష్, షాలేం రాజు, పీవీకే 5 గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ హోదాలో అరకొర సౌకర్యాలతో వున్న గ్రౌండ్‌ను అభివృద్ధి చేయాలనీ వినతిప్రత్రాలు ఇచ్చిన వెంటనే వాటిని ఆమోధించి ఈ స్టేడియం ఇంత చక్కగా ఏర్పాటు కావడానికి వారు ఎంతో సహకరించారని తెలిపారు. వారందరికీ కార్మికుల తరపున, క్రీడాకారుల తరపున ధన్యవాదములు తెలపినారు. అదేవిదంగా ఈ స్టేడియంలో సింగరేణిలో ఎక్కడలేని విదంగా ఫ్లెడ్ లైట్స్ ఏర్పాటు, గుంతలుగా వున్న గ్రౌండ్ సదును చేయడం, క్రికెట్ ప్రాక్టీస్ కొరకు నెట్ ఏర్పాటు గ్రౌండ్ ఏరియాను పెద్దది చేయడంలో సహకరించిన సివిల్ డిపార్ట్మెంట్, ఏరియా వర్కుషాప్, ఆర్‌సిహెచ్‌పి జీకే ఓసీ అధికారులకు, సిబ్బందికి ధన్యవాదములు తెలపడం జరిగినది. ఈ స్టేడియంలో సింగరేణి స్థాయి క్రికెట్ పోటీలు, జిల్లా, రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్



టోర్నమెంట్స్ జరుతుండడం ఎంతో శాంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగినది. ఈ సందర్బంగా వాకర్స్, క్రీడాకారులు గ్రౌండ్ లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి రజాక్ దృష్టికి తీసుకురావడం జరిగినది. 1. స్టేడియం నందు వాకింగ్ ట్రాక్, గ్రాస్ తో గ్రీనరి, ఇండోర్ గేమ్స్ ఆడడానికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ కోరడం జరిగినది. తప్పకుండ సింగరేణి ఉన్నత అధికారులకు విన్నవించి సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని వారికీ తెలపడం జరిగినది. ఈ సందర్బంగా రజాక్‌ను ఐఎన్‌టీయుసి కొత్తగూడెం ఏరియా వైస్‌గా ఎన్నిక అయినందుకు వారికీ అందరు శుభాకాంక్షలు తెలిపినారు. తనకు పదవి రావడానికి సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డి, జన ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోహనరెడ్డి, గోపాల్, గౌతమ్, రాజేశ్వర్రావు, చిలక రాజయ్య, అనొక రాజ్, బాబన్న ఆరె నాగభూషణం, చంద్రయ్య, కొప్పుల కుమార్, రమణ, దిల్ దార్ ఖాన్, శ్రీనివాస్, ప్రభాకర్, మల్లయ్య, శశిధర్ వంశీ, సత్యనారాయణ, డాక్టర్ రాము, వెంకటేశ్వర్లు, మల్లయ్య , సూర్యనారాయణ, మనోహర్, వాకర్స్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి బిజెపి ఆధ్వర్యంలో

# గావ్ ఛలో అభియాన్

### బిజెపి భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్

కొత్తగూడెం, ఫిబ్రవరి04(కెరటం ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రేపటినుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ తెలిపారు. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 5 నుండి 8 వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధ్యక్షుడు నుండి పోలింగ్ బూత్ అధ్యక్షుల వరకు ప్రతి ఒక్కరూ గ్రామాల్లో, బస్తీల్లో 24 గంటల పాటు ఉంటారని, ఆ గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించడం, స్వాతంత్ర సమరయోధులను కలుసుకోవడం, సమాజంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని ప్రత్యక్షంగా కలుసుకోవడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను



ప్రజలకు వివరించడం, భవ్య రామ్ మందిర నిర్మాణం



చేపట్టడం, ఆర్టికల్ 370 వంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలు, అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని మూడోసారి ఆశీర్వదించాలని ప్రజల్ని కొరడం జపుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ బూత్‌లో 51 శాతం ఓట్లను సాధించే విధంగా ప్రతి పోలింగ్ బూత్‌ను బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోర్దినేటర్ చిలుకురి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, పసుమర్తి సతీష్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ కుమార్, సుజాత నగత్ మండల అధ్యక్షులు భూక్య రాజేష్ నాయక్, అలువాల సందీప్, బొమ్మినేని క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలి

### సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్

కొత్తగూడెం, ఫిబ్రవరి04(కెరటం ప్రతినిధి)

ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సుకు మహాత్మ పూలే, డా. బి.ఆర్ అంబేద్కర్‌ల దార్శినికత్వ వెలుగులో, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్ అన్నారు. ఆదివారం ఎస్సీబీ నగర్ లోనే, న్యూ మోడరన్ ఇక్రా పాఠశాలలో, ఎంఏ బాసిత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస సదస్సులో సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, బహుజన విజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ యస్.వెంకటేశ్వర్లు, డిజిఎం చంద్రమౌళి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూలే , డాక్టర్ బిఆర్ అంబేద్కర్ల మార్గనిర్దేశంలో, సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే, వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి పరుచుకోవాలని తెలిపారు. క్రమశిక్షణ, వ్యక్తిగత ప్రవర్తన, విద్యాభ్యాసం, రాజ్యంగం, కులవివక్షతలపై, పూర్తి అవగాహణతో ఉండి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. తొలుత పాఠశాలలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదస్సులో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు జినుగు బాలశౌరి, బుద్దిస్ట్ సొసైటీ ఇండియా భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు కమలారని, బామ్ సేఫ్ జిల్లా కేడర్ సుగుణ రావు, మొక్కల రాజశేఖర్, నబి సాహెబ్ , బికులాల్, శంకర్, రాజశేఖర్ సురేష్, లక్ష్మి, శివ, పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.





## గ్రామీణ వైద్యు సేవలు అభినందనీయం

- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా

కొత్తగూడెం, ఫిబ్రవరి04(కెరటం ప్రతినిధి)

అత్యవసర పరిస్థితిలో మారుమూల పల్లెల్లో వైద్య సేవలందిస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్న గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు ఏరియాల ఎస్ఆర్ గార్డెన్స్లో ఆదివారం జరిగిన స్మర్ణ తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా స్థాయి మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ వైద్యం అందుబాటులోలేని మారుమూల ఏజెన్సీ పల్లెల్లో ఉంటూ ఎన్నో కష్టాలు పడుతూ అక్కడి ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారని, ఎంతో మంది ప్రాణాలు కాపాడిన చరిత్ర గ్రామీణ వైద్యులు ఉందన్నారు. సుదూర ప్రాంతాల వెల్లి వైద్యం చేయించుకోలేని పేదలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారన్నారు. కొన్ని సందర్భాలలో దాడులకు గురిఅవుతున్నప్పటికి నమ్ముకున్న వృత్తిపైనే ఆధారపడి జీవనా సాగిస్తున్నారని, ఇలాంటి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ వైద్యులు సమిష్టిగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం వీరిని గుర్తించి అధికారికంగా వైద్యం అందించే వెసులుబాటు కల్పించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.